క్లుప్తంగా

రహదారి ఆక్రమణలు తొలగింపు



దుర్గి: దుర్గి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను పోలీసులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ టి వెంకటరమణకు స్థానిక ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను ఏకరువు పెట్టారు. సమస్యలను పరిష్కరించాలని గతంలో అనేక మార్లు అధికారులకు వివరించినప్పటికీ పరిష్కారం కాలేదని ఆయనకు తెలిపారు. ఎస్ఐ సమస్యను పరిష్కార దిశగా చర్యలకు ఉపక్రమించారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సోమవారం జేసీబీ సహాయంతో ఆక్రమణలను తొలగింపు చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించారు. వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, సర్పంచ్ చాట్ల శాంత రమేష్, ఎంపీటీసీ కటకం గోపాల్, పలువురు నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు: ఎస్ఐ వెంకటరమణ

ప్రభుత్వ స్థలాలు, రోడ్లు ఆక్రమిస్తే ఉపేక్షించమని ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఎస్ఐ టి వెంకటరమణ అన్నారు. గత వారం రోజులుగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణల తొలగింపులో భాగంగా స్థానిక దుకాణాల నిర్వాహకులు, తోపుడు బండ్ల చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు తమకు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని కోరారు.

విలువలతో కూడిన విద్య ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : కార్పొరేట్ స్కూళ్లలో చదువుకునే డబ్బున్న విద్యార్థుల వద్ద ఉండే కంప్యూటర్లు, ట్యాబ్‌లను నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థుల వద్దకు సీఎం జగన్ తెచ్చాడని స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. కంప్యూటర్లు, ట్యాబ్‌ల ద్వారా విద్య నేర్చుకోకపోతే వెనుకబడతారనే భావనతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఆయన తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు ట్యాబ్‌లను ఎమ్మెల్యే కాసు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సాంకేతికరమైన విద్యను ఒక వైపు అందించటంతో పాటుగా విలువలతో కూడిన నాణ్యమైన విద్యావిధానం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థుల్లో 95శాతం మందికి అమ్మఒడి ద్వారా లబ్ధిజరుగుతుందన్నారు. ప్రపంచంలో సగభాగం ఇంగ్లిష్ మాట్లాడుతున్నారని, ఇంగ్లిష్‌పై పూర్తి స్థాయిలో పట్టుసాధిస్తే ఉన్నతమైన శిఖరాలు అధిరోహించవచ్చునని ఎమ్మెల్యే కాసు చెప్పారు. చరిత్ర కలిగిన ఈ హైస్కూల్ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటుగా పూర్వ విద్యార్థులు రూ. 35 లక్షలతో అభివృద్ధి పనులు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ షేక ఖాదర్‌భాషా, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, ఎస్ఎంసీ చైర్మన్ షేక్ సైసావలి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, మాజీ సర్పంచ్ మండపాటి రమేష్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాసరావు, మాజీ యార్డు చైర్మన్ మునగా నిమ్మయ్య, మాజీ మండల కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, ప్రధానోపాధ్యాయురాలు పి. శైలజ, నాయకులు దాచేపల్లి సైదారావు, బుగ్గల జానీ, షేక్ డాడీ పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచ్



దుర్గిలో విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న శేరెడ్డి గోపిరెడ్డి

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విజయపురిసౌత్: విద్యార్థుల అభ్యున్నతి కోసం ట్యాబ్‌ల పంపిణీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌సీఎం ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లను పంపిణీ చేసి అనంతరం మాట్లాడారు. ప్రతి పేద విద్యార్థి ట్యాబ్‌ల ద్వారా నూతన టెక్నాలజీ అందిపుచ్చుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. అలాగే స్థానిక పీటీజీ పాఠశాలలో మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీను, జెడ్పీటీసీ మల్లుస్వామి, వైఎస్సార్ జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరావు విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అన్నపూర్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, జి అంతోనమ్మ, జె విజయలక్ష్మి, జి తిరుపతమ్మ, మమత, ఆదిత్య శ్రీనివాస్, పీటీజీ ప్రిన్సిపల్ శ్రీనునాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో విప్లవాత్మక మార్పులు

గురజాల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి అన్నారు. మండలంలోని పల్లెగుంత గ్రామంలో ఏపీ మోడల్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, నగర పంచాయతీ విప్, కౌన్సిలర్ కె అనిల్‌కుమార్, షేక్ పీర్ అహ్మద్, పల్లెగుంత సర్పంచ్ వంకాయలపాటి మల్లయ్య, షేక్ నాసర్ సైదా, తదితరులున్నారు.

విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ

దుర్గి: జగనన్న ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లు విద్యార్థుల ఉన్నతికి ఎంతగానో ఉపయోగమని జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద అన్నారు. సోమవారం స్థానిక కేజీబీవి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సాయిశంకర్‌తో పాటు, ఎంపీపీ మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి కార్యక్రమాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి దానమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో సోమవారం 110 మంది 8వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య, ఎంఈఓ ఐ.వెంకటేశ్వర్లు, ఎంపీపీ దాసరి చౌడేశ్వరిలతో కలిసి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఐ. వెంకటేశ్వర్లు, సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్య, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ రె.ఫాదర్ నాగోతు చిన్నయ్య, హెచ్‌ఎం తుమ్మా దాసిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఫాతిమా మర్రెడ్డి, విద్యార్థులు తదితరులున్నారు.

రెంటచింతలలో..

రెంటచింతల: స్థానిక వైఆర్‌ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం 8వ తరగతి విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ యేచూరి వెంకట సైదయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు పూజల రామయ్యలతో కలిసి ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

ఆదర్శంగా నిలుస్తున్న మహిళా మార్టులు



పీడీ బాలునాయక్‌ను సన్మానిస్తున్న ఏపీఎంలు, సీసీలు

పిడుగురాళ్లరూరల్: మహిళలకు ఆదర్శంగా మహిళా మార్టులు నిలిస్తున్నాయని పల్నాడు జిల్లా డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఏర్పాటు చేయబోతున్న మహిళా మార్టును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళల ఆర్థిక స్వయం సంవృద్ధి సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా మార్టులను చేపడుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో పులివేందులు, తిరుపతి, పొద్దుటూరు అన్ని ప్రాంతాల్లో మహిళా మార్టులు విజయవంతం అయ్యాయన్నారు. ప్రతి మార్టులో ప్రతి రోజు సుమారు రూ. 5 లక్షల నుంచి రూ. 6 లక్షల విలువైన వస్తువులను ఇక్కడే ఇస్తున్నారన్నారు. అదేవిధంగానే పల్నాడు జిల్లాల్లో మొట్టమొదటిగా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మహిళా మార్టు ప్రజలకు అందుబాటులోకి రానున్నదని ఆయన అన్నారు. ఈ మార్టులో యజమానులు డ్వాక్రా మహిళలేనని ఆయన అన్నారు. దీంట్లో వారంతా భాగస్వాములుగా ఉంటారని, ప్రతి డ్వాక్రా మహిళ రూ. 3 వందలు చెల్లించి భాగస్వాములుగా చేరతారని ఆయన తెలిపారు. వచ్చిన లాభాన్ని డ్వాక్రా మహిళలు పంచుకుంటారని, మహిళా మార్టు యజమానులు ఎవరైతే రూ. 300లు కట్టి భాగస్వాములు అవుతారో వారే అని తెలియజేశారు. అనంతరం పీడీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి దుశాలువాలతో ఏపీఎంలు, సీసీలు సన్మానించారు. కార్యక్రమంలో గురజాల, దాచేపల్లి, మాచవరం, పిడుగురాళ్ల మండలలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు



చెన్నకేశవుని చెంత విష్ణుపారాయణం చేస్తున్న భక్తులు



ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మాచర్ల: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని పలు దేవాలయాలలో తెల్లవారుఝాము నుంచి వేలాది మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. పాత మాచర్లలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో వేలాది మంది భక్తులు తెల్లవారుఝాము నుంచి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, ఈఓ సాంబయ్య ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దర్శన సౌకర్యం కల్పించారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈఓ శ్రీగిరిరాజు నర్సింహ్మాబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించారు. పాత మాచర్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, నెహ్రూనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, ద్వార దర్శనం ద్వారా స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయా ఆలయ కమిటీలు, అధికారుల ఆధ్వర్యంలో స్వామి వార్లను పుర వీధుల్లో ఊరేగించారు.

వైకుంఠ ఏకాదశి పూజలు

గురజాల : వైకుంఠ ఏకాదశి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని దేవాలయాల్లో స్వామివార్లు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

చెన్నకేశవుని ఉత్తర ద్వార దర్శనం

కారెంపూడి: ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం పల్నాటి చెన్నకేశవస్వామి దర్శనార్థం భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచి చెన్నకేశవస్వామిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నకేశవస్వామితో పాటు పల్నాటి బ్రహ్మానాయుడు ఆయుధం నృసింహకుంతాన్ని కూడా ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకుడు కొమండూరి సత్య నారాయణాచార్యులు భక్తుల పేరుతో అర్చనలు చేశారు. దేవాదాయశాఖ, ఆలయ కమిటీ అధ్యక్షుడు చల్లా వీర్లవరప్రసాదరావు, సభ్యుడు కిల్లా కాశి తదితరులు స్వామి వారి ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు విష్ణుపారాయణం చేశారు. అలాగే సింగరుట్ల లక్ష్మీనారసింహస్వామి ఆలయంలో చింతపల్లి జనార్థన స్వామి ఆలయాలతో పాటు పలు ఆలయాలలో స్వామి ఉత్తర ద్వార దర్శనమిచ్చారు. భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రత్యేక అలంకారంలో వెంకటేశ్వరస్వామి దర్శనం



ప్రత్యేక అలంకారంలో వెంకటేశ్వరస్వామి

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక సుబ్బన్నతోట కాలనీలో, వెంకటేశ్వరస్వామి మాన్యం కాలనీలో వెంచేసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు ఓరుగంటి మారుతిశర్మ, శేష భట్టాచార్యులు ప్రత్యేక పూజలతో పాటు పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి(వైకుంఠ ఏకాదశి) పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వెంచేసిన శ్రీ అష్టలక్ష్మీ సమేత విష్ణుమూర్తిని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శనం చేసుకున్నారు. దేవస్థానం చైర్మన్‌లు నాళం పెదబాబు, కట్టమూరి వెంకట నాగేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. తుమ్మకోట గ్రామంలో స్వామివార్ల ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు.

సంక్షేమ పథకాలే సీఎం జగన్ ఆయుధాలు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ రథచక్రాలే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో ఆయుధాలని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 23వ వార్డు, 13 సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా నియోజకవర్గంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అదేవిధంగా స్థానిక సమస్యలను సైతం ప్రజలను అడిగి తెలుసుకుని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. అధికారులు కూడా స్థానిక సమస్యలపై దృష్టిసారించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నాయని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని 17 వేల గృహాలు ఉంటే ఇప్పటికే 5 వేల మందికి ఇళ్ల స్థలాలు అందించడం జరిగిందన్నారు. మరో రెండు వేల మందికి ఫిబ్రవరి నాటికి పట్టణంలోని ఎస్‌పీ కాలనీ సమీపంలో అందించబోతున్నామన్నారు. అలాగే పట్టణంలో ప్రధాన సమస్య బైపాస్ రోడ్డు నిర్మాణం అది కూడా పూర్తి కావచ్చిందని, త్వరలోనే పరిష్కారం అవుతుందని, అదేవిధంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పీడబ్ల్యూడీ కాలనీ, మార్కెట్ యార్డు, హైస్కూల్‌లో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం జరుగుతున్నాయన్నారు. త్వరలోనే పిడుగురాళ్ల పట్టణాన్ని ఓ ఉన్నతమైన పట్టణంగా తీర్చిదిద్దబోతున్నామన్నారు. అనంతరం వార్డులో ఇంటింటికి తిరిగి ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నరేళ్ల నుంచి లబ్ధిదారులకు చేకూరిన సంక్షేమ పథకాలను వారికి వివరించి కరపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, వార్డు కౌన్సిలర్ జూలకంటి శ్రీ రంగ రజని, శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, వార్డు కన్వీనర్ కొడూరి ప్రసాద్, ఆతుకూరి శ్రీధర్, వార్డు కౌన్సిలర్లు అన్నెం పద్మావతి, అజ్మీర శాదర, షేక్ అబ్దుల్లా, మాదాల కిరణ్‌కుమార్, కత్తెరపు వాసుదేవరెడ్డి, నేలటూరి బాలస్వామి, మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు, మున్సిపల్ డీఈ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.

పింఛన్‌తో ఎంతో మందికి ఆర్థిక భరోసా



ఒంటరి మహిళలకు పింఛన్ అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్



కొత్తగా మంజూరైన పింఛన్ లబ్ధిదారులకు అందజేస్తున్న నేతలు



డయాలసీస్ పేషెంట్‌కు పింఛన్ అందజేస్తున్న పార్టీ నేతలు

పల్నాడు జిల్లా డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్

పిడుగురాళ్లరూరల్: పింఛన్‌తో ఎంతో మంది వృద్ధులకు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పల్నాడు జిల్లా డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, కామేపల్లి గ్రామాల్లో పింఛన్ పంపిణీ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో 17 రకాల పింఛన్లు అందజేస్తున్నామని, 2,63,777 పింఛన్‌ను అందజేస్తున్నామన్నారు. వాటితోపాటు 8,818 పింఛన్‌లు కొత్తగా జిల్లాకు మంజూరు అయ్యాయన్నారు. గ్రామాల్లో పింఛన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వలంటీర్‌లే వారి ఇంటికి వెళ్లి పింఛన్ అందిస్తున్నారు. లబ్ధిదారులను పెరిగిన పింఛన్ రూ. 2750 అందజేస్తున్నారా, లేక ఏమైనా వలంటీర్లు అవకతవకలకు పాల్పడుతున్నారరని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలో పలు వార్డుల్లో కొత్తగా మంజూరైన పింఛన్లను సోమవారం పంపిణీ చేశారు. స్థానిక 8వ వార్డులో మంజూరైన పింఛన్లను మాజీ ఎంపీపీ కొప్పుల సాంబయ్య, వార్డు ఇన్‌చార్జీ సైదారావు, స్థానిక నాయకులు కొప్పుల రవికుమార్, కొమ్మా కరుణాకర్, కుందురు తిరుపతిరెడ్డి తదితరులు లబ్ధిదారులకు అందించారు. అదే విధంగా 14వ వార్డులో మంజూరైన పింఛన్లను వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రఫీ, నాయకులు పల్లె వెంగళరెడ్డి, మండపాటి వెంకటరెడ్డి, బలిమిడి నర్సయ్య తదితరులు పంపిణీ చేశారు.

డయాలసీస్ పేషెంట్‌కు పింఛన్ అందజేత

గురజాల : నిరుపేద కుటుంబాల్లో భరోసా కల్పించే విదంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని నూతనంగా వచ్చిన డయాలసీస్ పేషెంట్‌కు సోమవారం పింఛన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న అవ్వాతాతలకు, డయాలసీస్ వ్యాధితో బాధపడుతున్న వారికి పింఛన్ వారికి ఒక భరోసా కల్పించే విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో షేక్ నాసర్ సైదా, 2వ వార్డు కౌన్సిలర్ సుభాని, లాలు,వెల్ఫేర్ అసిస్టెంట్ వుల్లి నాగమల్లీశ్వరి, సెక్రటరీ, రాంబాబు, తదితరులున్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాచవరం: ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, నవరత్నాల అమలు గ్రామ సచివాలయ కన్వీనర్లు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నూతన పింఛన్లు ఆయా గ్రామాల పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్ల సమక్షంలో పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ వలంటీర్లు, పచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ వార్డు నాయకురాలికి పింఛన్

పిడుగురాళ్ల: పట్టణంలోని 7వ వార్డుకు చెందిన టీడీపీ మహిళా నాయకురాలు, 7వ వార్డులో గత మున్సిపాలిటీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన చల్లగుడ్ల సుశీలమ్మకు 7వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి పింఛన్ పంపిణీ చేశారు. సుశీలమ్మ వృదాప్య పింఛన్‌కు అర్హత సాధించడంతో వలంటీరే స్వయంగా సుశీలమ్మకు పింఛన్ వస్తోందని తెలియజేసి, అన్ని అర్హత పత్రాలను వలంటీర్ సమకూర్చి నూతన పింఛన్‌కు దరఖాస్తు చేశారు. దీంతో పట్టణంలోని పలువురు అభినందిస్తున్నారు.



టీడీపీ నాయకురాలు చల్లగుండ్ల సుశీలమ్మకు పింఛన్ అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

నూతన పింఛన్ల పంపిణీ

పిడుగురాళ్లరూరల్: సంక్షేమ పథకాలకు అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ కృషి చేస్తోందని పిడుగురాళ్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి పేర్కొన్నారు. పందిటివారిపాలెంలో సోమవారం నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందేవిదంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రవీంద్రారెడ్డి, ఎంపీటీసీ కె. కోటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు పందిటి నర్సిరెడ్డి, శ్రీ హరిరెడ్డి, అమర్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్లు అందచేత

రెంటచింతల: రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతలకు, వితంతు మహిళలకు, వికలాంగులకు పింఛన్లు అందచేస్తున్నట్లు మిట్టగుడిపాడు సర్పంచ్ గొట్టం ప్రమీలాగురవారెడ్డి అన్నారు. సోమవారం ఆమె గ్రామ సచివాలయంలో నూతనంగా మంజూరైన 8 మంది పింఛన్‌దారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

కంచరగుంటలో పింఛన్ల పంపిణీ

దుర్గి: మండల పరిధిలోని కంచరగుంటలో రెండవ రోజు పింఛన్లను వలంటీర్లతో కలిసి స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పంపిణీ చేశారు. సోమవారం గ్రామ సచివాలయ కన్వీనర్లు, లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి సీఎం జగనన్న పెంచిన రూ. 250తో కలిపి రూ. 2750లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వారితో పంచుకున్నారు. రాబోయే రోజుల్లో తామందరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొంతా కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు మాదాసు వెంకటేశ్వర్లు, మాదాసు భిక్షమయ్య, దేశం నాగిరెడ్డి, మాదాసు పెద్ద సాంబయ్య, గ్రామ సచివాలయ కన్వీనర్ మాదాసు శ్రీరామమూర్తి, పంచాయతీ సెక్రెటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేశాం



జగనన్న కాలనీలో కరెంట్ సరఫరాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. దాచేపల్లిలోని భట్రుపాలెం రోడ్డులో జగనన్న కాలనీలో కోటి రూపాయల వ్యయంతో 160 విద్యుత్ స్థంబాలు, 15 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. కాలనీకి సరఫరా చేసే కరెంట్‌ను సోమవారం ఎమ్మెల్యే కాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, ఒక్క దాచేపల్లిలోనే వెయ్యి మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ. 4లక్షల వరకు లబ్ధి జరిగిందని, కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో నివశిస్తున్న వారికి కరెంట్, మంచినీటి సౌకర్యం కల్పించామని ఆయన చెప్పారు. నెల రోజుల వ్యవధిలో నగర పంచాయతీలో మరో వెయ్యిమందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామని, ఇళ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం కష్టపడుతున్నారని, రాబోయే రోజుల్లో అంతా మంచే జరుగుతుందని ఎమ్మెల్యే కాసు అన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, మాజీ సర్పంచ్ మండపాటి రమేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, నాయకులు మునగా శ్రీనివాసరావు, కొమ్ము బుజ్జి, షేక్ డాడీ, జానీ, బండ్ల ఏసుపాదం, బండ్ల యాకోబు, బుగ్గల జానీ, విద్యుత్‌శాఖ ఏడిఈ వీరాంజనేయులు, ఏఈ నాయక్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శేషురెడ్డి

మాచర్ల: మాచర్ల నూతన మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా డి శేషురెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు పనిచేసిన తాత్కాలిక మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన ఎల్ రావు బదిలీ పై వెళ్ళగా ఆయన స్థానంలో ఒంగోలుకు చెందిన డి శేషురెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90100 01840 (పిడుగురాళ్ళ)
97053 46588 (మాచర్ల)
Office mail : sakshigntadvt@gmail.com